
GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
# క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
## తెలంగాణ జిల్లాలు
సోమవారం 01-06-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్





రాజకీయ అధికారాన్ని అడ్డం పెట్టుకుని, పబ్బం గడుపుకుంటున్న కొందరు స్థానిక కాంగ్రెస్ నేతల దౌర్జన్యాలు, ఇప్పుడు మర్రిగూడలో చర్చనీయాంశంగా మారాయి.. యరుగండ్లపల్లి శివారులోని సర్వే నెంబర్లు 303, 305 లలో ఉన్న సుమారు 20 ఎకరాల భూమిని కబ్జా చేసేందుకు, అధికారాన్ని వాడుకుంటూ ఒక వృద్ధురాలి కుటుంబంపై జరుగుతున్న దాష్టీకం, వ్యవస్థలకే మాయని మచ్చగా మారుతోంది. ఈ దుశ్చర్య వెనుక ఉన్నది ఎవరో కాదు, నిత్యం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేరును అడ్డుపెట్టుకుని, దందాలు చేసే ముగ్గురు కీలక మండల స్థాయి నేతలు..

# మర్రిగూడ భూ కుంభకోణంలో ముగ్గురు మండల కాంగ్రెస్ నేతలు..!?

వారి దనార్తికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేరు బదునామా ..!?

- ఏమాత్రం హక్కులు పత్రాలు లేని వారికి అండగా, ఉండటం వెనుక అసలు మర్మం సగభాగమేనా..!?
- భూమి మీదికి తోలుతూ గొడవలు ప్రేరేపించే విశ్వప్రయత్నాలు దేని కోసం..!?
- అటు పోలీసులను, ఇటు రెవెన్యూ అధికారులపై ఒత్తిడి నిజమే కదా..!?
- అధికార పార్టీ అంటూ, చెప్పింది చెయ్యాలంటూ హుకుం..!?
- నేడు ఫీల్డ్ మీదికి అధికారులను పంపి, పనులు ఆపే యోచనలో ఆ ముగ్గురు నేతలు..!?
- అవిటి పిల్లలతో కాలం వెల్లబోస్తున్న వృద్ధ మహిళపై వేధింపులా.!?
- తమకు హక్కు లేకున్నా సగం వాటా ఇవ్వాలంటూ.. ఈ నేతలతో రాయభారమా..!?
- వచ్చిన దాంట్లో వాటాలు రాసుకున్నారని.. సోషల్ మీడియా ప్రతినిధికి సైతం ముందే ఫిక్స్ అనేది నిజమేనా..!?
- మీడియా ప్రతినిధులు కాంగ్రెస్ నేతలు మాత్రమే.. ఉన్న గ్రూప్ లో అజ్ఞాత వ్యక్తి మీ వ్యూహమేగా..!?


**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):**

80 ఏళ్ల వృద్ధురాలు అయిన వాస రాజ్యలక్ష్మి, తన భర్త నర్సింహ సంపాదించిన ఈ 20 ఎకరాల భూమే, ఆ కుటుంబానికి ఆస్తి. ఆ వృద్ధురాలికి ఉన్న ముగ్గురు పిల్లలు 45 ఏళ్ల కుమార్తెతో సహా, పుట్టుకతోనే మానసిక వైకల్యంతో బాధపడుతున్నారు. వారి వైద్యానికి, కనీస అవసరాలకు ఆ భూమిని అమ్ముకోవాలని నిర్ణయించుకుంటే, అడుగడుగునా ముగ్గురు నేతలు అడ్డుపడుతున్నారు. ఏ ఒక్క ఆధార పత్రం లేకపోయినా, 'మాకు వాటా కావాలి' అంటూ, దౌర్జన్యంగా భూమి మీదకు మనుషులను పంపి, పనులు చేస్తున్న కూలీలను బెదిరించడం, వాహనాలను నిలిపివేయడం పరిపాటిగా మారింది.

**పోలీస్, రెవెన్యూ అధికారులపై ఒత్తిడి.. తెర వెనుక 'నకిలీ' నాటకం!**

ఈ భూమికి సంబంధించి సివిల్ వివాదాలు ఉంటే కోర్టుకు వెళ్లాలి. కానీ, దాన్ని వదిలేసి, నేరుగా పోలీస్, రెవెన్యూ అధికారుల కార్యాలయాలపై ఒత్తిడి తీసుకురావడం గమనార్హం.

2లో






## మా ఊరి ఆస్పత్రి మారదా...
# పేరుకే నియోజకవర్గ కేంద్రమా మునుగోడు..?

- ఆస్పత్రిలో వసతులలో మాత్రం శూన్యం
- ఆరు పడకలకే దిక్కులేదు
- మునుగోడు ఆస్పత్రిపై ఎమ్మెల్యే గారు జర దృష్టి పెట్టండి!
- 30 పడకల ఆస్పత్రిగా అప్ గ్రేడ్ చేయాలి
- నూతన భవనం ఏర్పాటు చేయండి సార్
- అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టి పెట్టాలి

2లో

## చెన్నారం చెరువుపై అధికారులకు
# ఎందుకింత ప్రేమ..!?

- నిలిచిపోయిన చోటే మళ్ళీ అక్రమ తవ్వకాలు..
- చెన్నారం చెరువును వదలని మట్టి మాఫియా!?
- అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన తర్వాతే మళ్ళీ మొదలైన దందా..!?
- చెన్నారంలో అసలేం జరుగుతోంది?
- వే-బిల్లుల మాటున భారీ మట్టి రవాణా..!?
- ఉన్న నిజాలు బయట పెడితే కేసులంటూ బెదిరింపులు..!?
- జిల్లా కలెక్టర్ స్పందించాలి.. లెక్కలకు రాని తవ్వకాలను ఆపివేయాలి..

2లో



# మర్రిగూడ భూ కుంభకోణంలో ముగ్గురు మండల కాంగ్రెస్ నేతలు..!?

**(మొదటి పేజీ తరువాయి)**

సదరు వివాదాస్పద భూమి వద్ద పనులు చేస్తున్న వారిని, భూమి కొనుగోలు అగ్రిమెంట్ హోల్డర్స్ ని భయపెట్టేందుకు, 'నక్సలైట్లు' అంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. ఒక సోషల్ మీడియా కంట్రిబ్యూటర్ సహాయంతో, ఏమాత్రం హక్కులు లేని ఓ నకిలీ వ్యక్తి ఫోన్ నెంబర్‌ను, మర్రిగూడలోని కీలక వాట్సాప్ గ్రూపుల్లో చేర్పించాడు సోషల్ మీడియా ప్రతినిధి. ఈ గ్రూపులో ఆ ముగ్గురు నేతలు ఉండటం, పరోక్షంగా ఈ కుట్రకు సహకరించడం విడ్డూరం.!

**ప్రశ్నిస్తున్న ప్రజలు.. బద్నాం అవుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి**

ప్రజలే దైవంగా భావించే ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేరును, ఈ నేతలు తమ స్వార్థం కోసం వాడుకుంటున్నారు. మూడున్నర కోట్ల డీల్.. అందులో సగం వాటా మాది" అంటూ.. ఆ ముగ్గురు నేతలు వైనంపై ఇప్పుడు స్థానికంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.!? ఈ అంశంపై ఈ వ్యక్తులపై మండలంలో అనేక ఆరోపణలు వినపడుతున్నాయి..!? 40 ఏళ్లుగా ఆ భూమి రిజిస్ట్రేషన్ పత్రాలు వృద్ధురాలి కుటుంబం పేరు మీద ఉన్నా, ఏ ఆధారంతో వీరు వాటా అడుగుతున్నారు.? రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగిగా చెప్పుకునే సదరు వ్యక్తి, 50 ఏళ్లుగా నిద్రపోతున్నారా? ఇప్పుడు ఆస్తిపై కన్నేయడం వెనుక ఉన్నది ఎవరు? అనే కోణంలో మండలంలో ప్రచారం కొనసాగుతుంది..!?

**అధికారులకు విన్నపం.. చట్టం ముందు 'నేతలు' కాదు.. బాధితులే ముఖ్యం!**

ఈ విషయంలో రెవెన్యూ, పోలీస్ అధికారులు ఎటువంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని



స్థానికులు కోరుతున్నారు. నకిలీ వ్యక్తుల మాటలు నమ్మి, బాధితులకు అన్యాయం చేస్తే అది వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తుందన్నారు. "ఎమ్మెల్యే గారూ, మీ అమ్మను అనుకో నాయనా..' మీ పేరును అడ్డం పెట్టుకుని మీ అనుచరులే మమ్మల్ని రోడ్డున పడేస్తున్నారని, ఈ దౌర్జన్యం నుండి మాకు విముక్తి కల్పించండని, ఆ వృద్ధురాలు చేస్తున్న రోదన ప్రతి ఒక్కరినీ కలచివేస్తోంది.. ఇప్పటికైనా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పందించి, తన పేరును అప్రతిష్టపాలు చేస్తున్న, ఆ ముగ్గురు నేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని, భూమిని అమ్ముకునే విషయంలో ఆ వృద్ధ కుటుంబానికి రక్షణ కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

**నిజానిజాలు తేల్చాల్సిన సమయం ఆసన్నమైంది! అధికారులు ఏం చేయబోతున్నారనేది వేచి చూడాలి.. పూర్తి వివరాలతో, అసలు విషయాలను మరో క్రైమ్ మిర్రర్ కధనం ద్వారా మీ ముందుకు..**

# మా ఊరి ఆస్పత్రి మారదా....
# పేరుకే నియోజకవర్గ కేంద్రమా మునుగోడు..?

**మునుగోడు, మే 31( క్రైమ్ మిర్రర్):** మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (ప్రాఆకే) తీవ్ర అసౌకర్యాల నడుమ కొట్టుమిట్టాడుతోంది. పేరుకే నియోజకవర్గ కేంద్రమైనా, ఇక్కడి ఆస్పత్రిలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. "మా ఊరి ఆస్పత్రి మారదా..?" అంటూ మునుగోడు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక శాసనసభ్యులు (ఎమ్మెల్యే) స్పందించి, ఆస్పత్రి పరిస్థితిని మెరుగుపరచాలని మునుగోడు ప్రజలు వేడుకుంటున్నారు.




**ఆరు పడకలకే దిక్కులేదు..**

ప్రస్తుతం ఈ ఆరోగ్య కేంద్రంలో ఉన్న ఆరు పడకలు కూడా సరిగ్గా లేకపోవడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కనీసం కూర్చోవడానికి, ప్రశాంతంగా చికిత్స చేయించుకోవడానికి కూడా ఇక్కడ సరైన వసతులు లేవు.

**రోగులకు కనీస సౌకర్యాలు 'నిల్'**

ఆస్పత్రిలోని మూత్రశాలలు అత్యంత అధ్వాన్నంగా, అపరిశుభ్రంగా మారి రోగాలను నయం చేయాల్సిన చోటే కొత్త రోగాలు వచ్చేలా తయారయ్యాయి.

**30 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయాలి..**

మునుగోడు నియోజకవర్గ కేంద్రం కావడంతో చుట్టుపక్కల గ్రామాల నుంచి వందలాది మంది రోగులు ప్రతిరోజూ ఇక్కడికి వస్తుంటారు. అయితే ఇక్కడ వసతులు, వైద్య సేవలు అందకపోవడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జిల్లా ఆస్పత్రికి పరుగులు తీయాల్సి వస్తోంది. సాధారణ చికిత్సల కోసం కూడా దూర ప్రాంతాలకు వెళ్లాల్సి రావడంతో పేద ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోంది. మునుగోడు ప్రాఆకే కి నూతన భవనాన్ని మంజూరు చేసి, దీనిని కనీసం 30 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు..

**మునుగోడు ప్రజల డిమాండ్**

"ఎమ్మెల్యే గారు.. జర మా మునుగోడు ఆస్పత్రిపై దృష్టి పెట్టండి. నూతన భవనాన్ని ఏర్పాటు చేసి, కనీస వసతులు కల్పించి మమ్మల్ని జిల్లా ఆస్పత్రులకు తిరిగే తిప్పల నుండి తప్పించండి."

మునుగోడు ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పెద్దలు, స్థానిక ఎమ్మెల్యే గారు తక్షణమే స్పందించి, నూతన భవన నిర్మాణానికి, 30 పడకల ఆస్పత్రి ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని మునుగోడు ప్రజలు వేడుకుంటున్నారు.



# చెన్నారం చెరువుపై అధికారులకు ఎందుకింత ప్రేమ..!?

**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం, చెన్నారం చెరువులో అక్రమ మట్టి తవ్వకాల పర్వం మళ్ళీ మొదలైంది. గతంలో ఈ అక్రమాలపై 'క్రైమ్ మిర్రర్' పత్రిక వరుస కథనాలు ప్రచురించడంతో, జిల్లా యంత్రాంగం స్పందించి, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి పనులను నిలిపివేసింది. అధికారులు యంత్రాలను కూడా తరలించడంతో అంతా సద్దుమణిగిందని భావించిన స్థానికులకు, ఇప్పుడు మళ్ళీ అదే తంతు మొదలవ్వడం ఆందోళన కలిగిస్తోంది. ఒకే వే-బిల్లుతో రోజంతా టిప్పర్లు తిరుగుతూ, అనుమతులకు విరుద్ధంగా మట్టిని తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. చెరువు పూడికతీత పేరుతో చేపట్టిన ఈ దందాలో, అనుమతులకు మించి భారీ స్థాయిలో మట్టిని తరలించి, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం ఒక వే-బిల్లుపై ఒక్క ట్రిప్పు మాత్రమే అనుమతి ఉండాలి, కానీ ఇక్కడ ఒకే బిల్లుతో రోజంతా వందల కొద్దీ ట్రిప్పులు తిరుగుతున్నాయని సమాచారం.!? గతంలో అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన తర్వాత పనులు నిలిచిపోయినప్పటికీ, ఇప్పుడు మళ్ళీ అదే వేగంతో పనులు ప్రారంభం కావడంతో, అధికారుల పనితీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.! అక్రమ తవ్వకాలపై ఫిర్యాదులు అందుతున్నా, మైనింగ్, ఇరిగేషన్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక అసలు మతలబు ఏంటనేది ప్రశ్నగా మిగిలింది. చెరువు కట్టకు దగ్గరగా తవ్వడంతో కట్ట బలహీనపడటంతో పాటు, రోడ్లు ధ్వంసమవుతున్నాయని, దుమ్ము ధూళితో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఫిర్యాదులు వస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని స్థానికులు అనుకుంటున్నారు. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, ఈ అక్రమ మట్టి దందాను పూర్తిగా నిలిపివేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఇలా ఆగిన పనులు తిరిగి ప్రారంభం కావడం, అధికారుల పని తనానికి, చెన్నారం చెరువు మట్టి దోపిడీపై అధికారులకు ఉన్న ప్రేమ కనపడుతుంది..! తప్పులను బయట పెడుతూ, వార్త కథనాలు రాస్తున్న ప్రతినిధులపై, తప్పుడు కేసులు పెట్టాలనే యోచన వెనుక ఉన్న కుట్ర అర్థం అవుతుంది. అక్రమాలపై ఎవరు అడిగినా ఇలా కేసులు పెడుతామని బెదిరింపులకు పాల్పడటం, వచ్చిన వారిని కాల్లు చేతులు విరుస్తామనడం వెనుక, ఉన్న దౌర్జన్యకాండ బహిర్గతం అవుతుంది.. నల్లగొండ జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖ అధికారులు ఏ విధంగా చర్యలు తీసుకోనున్నారో చూడాల్సి ఉంది..





## రోస్టర్ విధానాన్ని సవరించాలి : గండమళ్ళ చెన్నయ్య

హైదరాబాద్ క్రైమ్ మిర్రర్: తెలంగాణాలో ఎస్సీ వర్గీకరణ రోస్టర్ విధానంలో మాలలకు జరుగుతున్న అన్యాయం పట్ల మాజీ హోం శాఖ మంత్రి కుందూరు జానారెడ్డిని ఆదివారం హైదరాబాద్ లోని నివాసంలో మాలల జేఏసీ నాయకులు కలిసి రోస్టర్ విధానాన్ని సవరించాలని కోరారు. సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. వెంటనే తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో మరియు బట్టి విక్రమార్క , ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర్ రాజనరసింహ లతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలల జేఏసీ చైర్మన్ చెన్నయ్య, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు భైర్ల శ్రీనివాస్, మరిపల్లి శ్రీకాంత్, కొక్కు అనిల్ కుమార్, బూరుగు రమేష్, గడమాండ్ల రమేష్, జెట్టి గిరి, ప్రణయ్, మారేడు ప్రసాద్, సుధాకర్, నరేందర్, రాజు, మని సాయి, కూడా. ఖ. రాజు పాల్గొన్నారు.

## మందమర్రి ఏరియాలో జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

- ఉత్తమ సింగరేణి ఉద్యోగులకు సన్మానం



మందమర్రి, మే 31 (క్రైమ్ మిర్రర్): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 2న నిర్వహించే వేడుకల్లో మందమర్రి ఏరియాకు చెందిన ఇద్దరు ఉద్యోగులు ఉత్తమ పురస్కారాలకు ఎంపికయ్యారు. సంస్థ అభివృద్ధి, ఉత్పత్తి లక్ష్యాల సాధనలో చూపిన ప్రతిభ ఆధారంగా వీరిని ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. కేకే ఓసీపీలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఅండ్ఎం)గా పనిచేస్తున్న డి. సంతోష్‌కుమార్ కార్పొరేట్ స్థాయి ప్రథమ ఉత్తమ ఉద్యోగిగా ఎంపికయ్యారు. కాసిపేట-2 ఇంక్లైన్‌లో ఎస్‌డీఎల్/ఎల్‌హెచ్‌డీ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న బి. రాజ్‌కుమార్ ఏరియా స్థాయి ద్వితీయ ఉత్తమ ఉద్యోగిగా ఎంపికయ్యారు. జూన్ 2న జరిగే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఏరియా ఉన్నతాధికారులు వీరికి పురస్కారాలు అందజేసి సన్మానించనున్నారు. అవార్డులకు ఎంపికైన ఉద్యోగులకు అధికారులు, సహోద్యోగులు అభినందనలు తెలిపారు.



# జిల్లా వ్యాప్తంగా విస్తృత నాఖా బందీ -- ఆకస్మిక వాహన తనిఖీలు


- దాదాపు 1500 మంది పోలీసు సిబ్బందితో ప్రత్యేక తనిఖీలు
- అనుమానస్పద వాహనాలు, వ్యక్తులపై ప్రత్యేక నిఘా
- ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం
- నేర నియంత్రణకు నిరంతర తనిఖీలు
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్




నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్): నల్లగొండ జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించే లక్ష్యంతో, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు శనివారం రాత్రి, జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నాఖా బంది నిర్వహించి, ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని, వివిధ ప్రాంతాల్లో తనిఖీలను పరిశీలిస్తూ పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో దాదాపు 1500 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో ప్రత్యేకంగా, 47 చెక్ పాయింట్లు ఏర్పాటు చేసి విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. నల్లగొండ, మిర్యాలగూడ, దేవరకొండతో పాటు ప్రధాన పట్టణాలు, జాతీయ రహదారులు, రద్దీ కూడళ్లు, అనుమానాస్పద ప్రాంతాలు, రాత్రి వేళల్లో యువకుల గుంపులు ఎక్కువగా తిరిగే ప్రాంతాల్లో పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనాలు, కార్లు, ఆటోలు, ఇతర వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులు, నెంబర్ ప్లేట్లు పరిశీలించడంతో పాటు, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక దృష్టి సారించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, ట్రిపుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్, సైలెన్సర్లు మార్పులు చేసిన వాహనాలు, నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే మొత్తం 738 వాహనాలపై చర్యలు తీసుకున్నారు. రాత్రి వేళల్లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను ప్రశ్నించి వారి వివరాలు నమోదు చేశారు. నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లు, అనుమానాస్పద వాహనాల కదలికలపై పోలీసులు ప్రత్యేకంగా నిఘా పెట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించమని, ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, నేరాల నియంత్రణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారు, రాత్రి వేళల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. యువత చట్టాలను గౌరవించి బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించిన ఎస్పీ పవార్, రోడ్లపై స్టంట్లు చేయడం, అధిక శబ్దాలతో వాహనాలు నడపడం, ప్రజలకు అసౌకర్యం కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే, కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. ప్రజలు పోలీసులకు సహకరించి అనుమానాస్పద వ్యక్తులపై, పలు ఘటనలపై వెంటనే సమాచారం అందించాలని, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు శివరాంరెడ్డి, రాజశేఖర్ రాజు, సీఐలు, ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లాలో స్థానిక సంస్థల నిధుల దుర్వినియోగం.

- సమగ్ర విచారణకు డిమాండ్.





నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్): నల్గొండ జిల్లా, చింతపల్లి మండలం, ఘుడియ గౌరారం గ్రామంలో వెలుగుచూసిన నిధుల దుర్వినియోగం, అక్రమాల వ్యవహారం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గ్రామ పంచాయతీకి ప్రభుత్వం కేటాయించిన 15వ ఆర్థిక సంఘం నిధులు, స్థానిక ప్రజా ప్రతినిధుల కనుసన్నల్లో పక్కదారి పడుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామ అభివృద్ధి కోసం వినియోగించాల్సిన నిధులు, పారదర్శకతకు దూరంగా, వ్యక్తిగత ప్రయోజనాల కోసం దారి మళ్లించబడుతున్నాయన్నది, స్థానిక వార్డు సభ్యుల ప్రధాన ఆరోపణ. గ్రామ పంచాయతీకి మంజూరైన సుమారు ఒక లక్ష 59 వేల 234 నిధులను, ఎటువంటి ఎం.బి రికార్డులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా సర్పంచ్ భర్త ద్వారా ఖర్చు చేయడం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీలో పనిచేసే సిబ్బందికి జీతాలు చెల్లించడంలో కూడా అక్రమాలు చోటుచేసుకున్నాయని, వారి ఖాతాల్లో నేరుగా జమ చేయకుండా, ఇతర వ్యక్తుల పేర్లతో చెల్లింపులు జరుగుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ నిర్వహణలో పారదర్శకత లోపించడం, వార్డు సభ్యులను సంప్రదించకుండానే కీలక నిర్ణయాలు తీసుకోవడం వంటి అంశాలు, పంచాయతీ పాలనపై తీవ్ర అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. గ్రామ పంచాయతీ సమావేశాలు జరుగుతున్న సమయంలో, వార్డు సభ్యులు అడిగే ప్రశ్నలకు సరైన సమాధానాలు లభించకపోగా, అసభ్యకరమైన ప్రవర్తన ఎదుర్కోవాల్సి వస్తుందని, వార్డు సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు, గ్రామ పంచాయతీకి చెందిన సర్వే నంబర్లు 25, 26లోని వ్యవసాయ భూములను అక్రమంగా చదును చేసే పనులు జరుగుతున్నాయని, దీనిని సర్పంచ్ భర్త ప్రోత్సహిస్తున్నారని స్థానికులు అనుకుంటున్నారు. ఈ అంశాలపై నిజాన్ని నిగ్గు తేల్చాలని కోరుతూ, నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ అక్రమాలపై ఉన్నత స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని, పంచాయతీ నిధులు, ఆస్తుల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజాధనం ఇలా దుర్వినియోగం కావడం, స్థానిక సంస్థల పాలనపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని దెబ్బతీస్తోందని మేధావులు అభిప్రాయపడుతున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి వాస్తవాలను నిగ్గు తేల్చాలని ఈ సంఘటన స్పష్టం చేస్తోంది. ఈ అవినీతిపై సిపిఐ మండల సహాయక కార్యదర్శి, గడియ గౌరారం 9వ వార్డు మెంబర్, ఉజ్జిని అంజన్ రావు స్పందించారు.. వెంటనే ఉన్నత అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, ముందు ముందు ఇలాంటి అవినీతి జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..





# మీర్పేట్ లో సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :**మీర్పేట్ లో బాలాపూర్ మండల ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా నాయకులు దాసరి బాబు అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గోరింకల నరసింహా, చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకోని యాదగిరి చారి, జిల్లా నాయకులు శేఖర్ యాదవ్, బీసీడబ్ల్యూ నాయకులు నీలం వెంకయ్య, మల్లికార్జున్, జిహెచ్ఎంసి నాయకులు సిహెచ్ యాదగిరి, సిఐటియు ట్రాన్స్పోర్ట్ నాయకులు లక్ష్మారెడ్డి, బీసీడబ్ల్యూ నాయకులు నరసింహ, బురాన్, వెంకటేష్, జాపాల జంగయ్య, నారాయణ సత్తయ్య, నారాయణ పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ మండల సమావేశం

**ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు ఊట్కూర్ అశోక్ గౌడ్**

**ఆత్మకూరు(ఎం),మే31/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన మండల సమావేశం ఆదివారం రోజు నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు ఊట్కూర్ అశోక్ గౌడ్ హాజరై మాట్లాడుతూ రైతు గోస - బిజెపి భరోసా యాదాద్రి జిల్లాలో నిర్వహించడం ద్వారా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు వేగవంతం చేసిందన్నారు.సర్(ా×=)గురించి బిఎల్ఓ2 కు మార్గదర్శకాలు చేసినారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాటూరి అచ్చయ్య ,జిల్లా కార్యదర్శులు కామిటి కారి కృష్ణ,తడిసిన మల్లారెడ్డి,కిసాన్ మోర్చా నాయకులు బొట్టు అబ్బయ్య, జిల్లా నాయకులు బొబ్బలి ఇంద్రారెడ్డి ,బండారు సత్యనారాయణ,ఉప సర్పంచ్ నరేష్,గ్రామ శాఖ అధ్యక్షులు లోడి వెంకటయ్య,బిజెపి నాయకులు బబ్బూరి శివలింగం,శెట్టి పెల్లి కుమార్, గజ్జెల్లి మధు,బిఎల్ఓ 2 నాయకులు శోభన్ బాబు, సీలోజు సత్యనారాయణ, బూడిది నరసింహ,కే గణేష్, జోగు శివ కుమార్,కొంగరి శంకర్, భాషబోయిన లింగయ్య, బీజేవైఎం నాయకులు బజ్జ పవన్,బండారు సాయి, తదితరులు పాల్గొన్నారు.



# మార్కెట్లో పడిగాపులు కాస్తు గోస తీస్తున్న రైతన్నలు

- రైతులు వడ్లు మార్కెటుకు తెచ్చి 45 రోజుల నుండి వడ్లు మార్కెట్ లోనే నిద్ర
- లారీలు రావుఌకాంటాలు కాక
- రైతన్నల గోస తాలు,తరుగు పేరుతో క్వింటాలుకు 4 కిలోలు మిల్లర్ల దోపిడీ చోద్యం చూస్తున్న ప్రభుత్వ అధికారులు,పట్టించు కొని ప్రజా ప్రభుత్వం
- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్

**ఆత్మకూరు(ఎం),మే31/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఆదివారం రోజున వ్యవసాయ మార్కెట్లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలన చేయడం జరిగింది.అనంతరం తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు గౌడ్ మాట్లాడుతూ గత 45 రోజులుగా వడ్లు తెచ్చి రైతులు మార్కెట్లోనే కాపలాగా ఉంటున్నారని లారీలు రాక,వడ్లు కాంటాలు కాక మార్కెట్లో పడిగాపులు కాస్తుఌగోస తీస్తున్న రైతన్నలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు.సామా సత్తిరెడ్డి, సామ నర్సిరెడ్డి అనే రైతులు గత 41 రోజులుగా మార్కెట్లకు తెచ్చిన వడ్లు కొనుగోలు కాక వడ్ల కుప్పల వద్ద ఇబ్బందులు పడుతున్నమనీ వడ్లను కాంటాలు కాక పోవడం వల్ల వర్షాకాలం సమీపిస్తున్నందున ఉరుములు మెరుపులు వడగళ్ల వానలకు భయాందోళనతో ఉన్నామని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు.ఆరుగాలం కష్ట పడి పనిచేసిన ప్రభుత్వాలు రైతులపై కనికరం చూపడం లేదని ఒకవైపు అధికారుల నిర్లక్ష్యం మిల్లర్ల దోపిడీ యదేచ్చగా కొనసాగుతున్న ప్రభుత్వ యంత్రాంగం చోద్యం చూస్తున్నారని తెలిపారు.ఈ



కార్యక్రమంలో వృత్తి సంఘాల నాయకులు వేముల బిక్షం, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి, రచ్చ గోవర్ధన్,రాచమల్ల సత్తయ్య,సుంకిశాల యాదయ్య, బొడిగ కృష్ణ, పైళ్ల యాదయ్య, కోరే చంద్రయ్య,సామ సత్తిరెడ్డి,సామ నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు అవగాహన సదస్సు

- పటాన్‌చెరు లో జీఎంఆర్ కన్వెన్షన్‌లో భారీగా పాల్గొన్న బిఆరెస్ శ్రేణులు
- 422 బూత్‌ల వారీగా యువతతో సభ్యత్వ నమోదు లక్ష్యం
- 1.26 లక్షల ఓటర్లను చేరుకోవడమే లక్ష్యం: ఆదర్శ్ రెడ్డి
- కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలులో విఫలమయ్యాయి: ఎర్రోళ్ల శ్రీనివాస్
- బీఆర్ఎస్ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి: గూడెం మహిపాల్ రెడ్డి
- పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి: నాయకుల పిలుపు ఆదర్శ్ రెడ్డి
- "కేసీఆర్, హరీష్ రావు ఆదేశాల మేరకు పటాన్‌చెరులో బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 31:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్‌చెరు లోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో బీఆర్ఎస్ డిజిటల్ సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు సభ్యత్వ నమోదు కార్యక్రమంపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గంలో మొత్తం నాలుగు వందల ఇరవై రెండు పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, ప్రతి పోలింగ్ కేంద్రం నుంచి ఓటరు గుర్తింపు కార్డు కలిగి ఉండి ఆండ్రాయిడ్ ఫోన్ వినియోగంపై అవగాహన ఉన్న ఇద్దరు యువత పేర్లను పార్టీకి సూచించాలని కోరారు. నియోజకవర్గంలోని లక్షా ఇరవై ఆరు వేల మంది ఓటర్లను చేరుకోవడమే లక్ష్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమానికి ఈ సభ్యత్వ నమోదు ప్రక్రియ ఎంతో ఉపయోగపడుతుందని, బూత్ స్థాయిలో ఓటర్ల వివరాలను సమగ్రంగా పరిశీలించడం ద్వారా నకిలీ ఓటర్లు, నిజమైన ఓటర్లను గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా




బిఆరెస్ పార్టీ ఇంచార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీల అమలులో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేసి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. గత పన్నెండు సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని కోరారు. ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుండాల నుంచి పాలకుర్తి వరకు బీజేపీ పాదయాత్ర

- ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు ఉట్నూరి అశోక్ గౌడ్

**ఆత్మకూరు(ఎం),మే31/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం ఆదివారం రోజు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పింగిల్ విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గుండాల నుండి పాలకుర్తి వరకు చేపట్టిన పాదయాత్ర కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా బీజేపీ అధ్యక్షులు ఉట్నూరి అశోక్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు.?ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి సోమనర్సయ్య ఆధ్వర్యంలో ఒక ముఖ్యమైన డిమాండ్‌ను లేవనెత్తారు. వర్షాకాలంలో ఆయా ప్రాంతాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, నూనెగూడెం హై-లెవల్ బ్రిడ్జి (ఐ లెవెల్ బ్రిడ్జి) నిర్మాణాన్ని ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు.?ఈ



కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి ఆచయ్య , జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి, కామిటికారి కృష్ణ, పార్టీ మండల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్‌తో జగ్గారెడ్డి ఆసక్తికర ముచ్చట్లు

- ఆటో డ్రైవర్‌తో జగ్గారెడ్డి ముఖాముఖి
- ఛార్జీల పెంపు, రూ.10 వేల సాయంపై చర్చ
- ఖజానా పరిస్థితులపై జగ్గారెడ్డి వ్యాఖ్యలు
- ఆటో కార్మికుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తానన్న జగ్గారెడ్డి

**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ మే 31:** మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఓ ఆటో డ్రైవర్‌తో జరిపిన సంభాషణ ఆసక్తికరంగా సాగింది. ప్రజల మధ్య పర్యటించిన సందర్భంగా ఆటో కార్మికుడితో మాట్లాడిన జగ్గారెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడికి ఏం చెప్పాలని కోరుతున్నారని ప్రశ్నించారు. దీనికి స్పందించిన ఆటో డ్రైవర్, ఆటో ఛార్జీల పెంపుతో పాటు ఎన్నికల సమయంలో ఆటో కార్మికులకు హామీ ఇచ్చిన పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరాడు. ఆటో ఛార్జీలు పెంచితే ప్రజలు తమపై అసంతృప్తి వ్యక్తం చేస్తారని జగ్గారెడ్డి పేర్కొన్నారు. దీనికి ప్రతిస్పందనగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగినప్పుడు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రజలు విమర్శిస్తున్నారని ఆయన అన్నారు. ఆటో కార్మికులకు హామీ ఇచ్చిన పది వేల రూపాయల విషయంపై మాట్లాడుతూ, గత ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి వెళ్లిందని, ఆర్థిక పరిస్థితులు మెరుగుపడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆటో కార్మికుల ఖాతాల్లో ఆ మొత్తాన్ని జమ చేస్తారని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.



# సమస్యల పరిష్కారానికి కృషి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** అల్మాస్‌గూడలోని వినాయక హిల్స్ ఫేస్-3, రోడ్డు నంబర్ 5, 6, 8 కాలనీ వాసులు ఎదుర్కొంటున్న రోడ్ల సమస్యలను స్థానిక నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా ఆయన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మరియు మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ?సమస్యను అర్థం చేసుకున్న కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, పారిజాత నరసింహారెడ్డి తక్షణమే స్పందించి బడంగ్‌పేట్ సర్కిల్-16 మున్సిపల్ అధికారులతో మాట్లాడారు. ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాయకుల విజ్ఞప్తి మరియు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మున్సిపల్ ఏఈ హరీష్ వినాయక హిల్స్ ఫేస్-3 లోని 5, 6, 8 రోడ్డు నంబర్ల పరిధిలో క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. రోడ్ల దుస్థితిని స్వయంగా చూసిన ఆయన, త్వరలోనే ఈ రోడ్లకు నిధులు మంజూరు చేయించి, వీలైనంత త్వరగా రోడ్ల నిర్మాణం పూర్తి చేసే బాధ్యతను తీసుకుంటామని కాలనీ వాసులకు గట్టి హామీ ఇచ్చారు. ?తమ సమస్యపై సానుకూలంగా స్పందించి అధికారులను రప్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వానికి కాలనీ ప్రజలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ రోడ్ల పరిశీలన కార్యక్రమంలో భాగంగా ఏఐసీసీ విచార్ విభాగ్ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డితో పాటు ఏదుళ్ళ ప్రతాపరెడ్డి, శివారెడ్డి, అయోధ్య చారి, వినోద్ నాయక్, జగాల్ రెడ్డి, రవీందర్ నాయక్, కృష్ణా గౌడ్, సుదర్శన్, ఇతర ముఖ్య నాయకులు మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# త్రిపుల్ ఐటీ సీట్లకు ఎంపికైన విద్యార్థినీలు

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** ఇటీవల విడుదలైన ట్రిపుల్ ఐటీ ప్రవేశాల ఫలితాల్లో పెదనెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఊరుకొండ పల్లవి, నూతనకల్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వర్షిత బాసర ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించారు.పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచి సత్తా చాటారు.బాసరలో ట్రిపుల్ ఐటి సాధించడం పట్ల ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు విద్యార్థినులను అభినందించారు. ఈసందర్భంగా హెచ్‌ఎం రాములు నాయక్,డి.శివయ్య మాట్లాడుతూ పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని చదివిన పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.దవిద్యార్థినిలు మాట్లాడుతూ తన విజయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఎంతో ఉందని, భవిష్యత్తులో ఇంజినీరింగ్ రంగంలో రాణించి సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతానని తెలిపారు.







# జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనాన్ని ఏర్పాటు చేయాలి

**తెలంగాణా జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు షానూర్ డిమాండ్**

**ఆత్మకూరు(ఎం),మే31/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా అన్నారు.ఆదివారం రోజున టీజెఏ జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల కోసం ప్రభుత్వం స్థలాన్ని కేటాయించి ప్రెస్ క్లబ్ భవనాన్ని నిర్మించి ఇవ్వాలని కోరారు.ఇప్పటివరకు జిల్లాలో ప్రెస్ క్లబ్ భవనం లేకపోవడం చాలా దారుణమని అన్నారు.జిల్లా కేంద్రం మరియు వివిధ మండల జర్నలిస్టుల సమస్యలను వివరించడానికి ఒక వేదిక లేకపోవడం వల్ల జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే, అధికారులు దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న ,జిల్లా ఉపాధ్యక్షులు ఖదీర్,రెహమాన్,జిల్లా ప్రచార కార్యదర్శి సిరిల్,సభ్యులు అల్తాఫ్,తదితరులు పాల్గొన్నారు.

# కేరళ మాజీ సీఎం పినరాయి విజయన్ నివాసంపై ఈడీ దాడులను ఖండించిన సీపీఎం

- సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన
- బీజేపీ--కాంగ్రెస్ కుమ్మక్కుతోనే దాడులు: కరికె రాజయ్య

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 31:** కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరాయి విజయన్ నివాసంపై ఈడీ దాడులను నిరసిస్తూ ఆదివారం సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కె. రాజయ్య మాట్లాడుతూ.. కేరళలో ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేసిన నాయకుడిపై రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ఈడీ దాడులు జరిగాయని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి కుట్రపూరితంగా వ్యవహరిస్తూ సీపీఎంను బలహీనపర్చేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. ప్రతిపక్షాల గొంతును అణచివేసేందుకు కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను వినియోగిస్తోందని ఆరోపించారు. ప్రజల సమస్యలను పక్కనపెట్టి రాజకీయ వేధింపులకు పాల్పడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. దేశంలో ప్రశ్నించే స్వరాలను అణచివేయాలని ప్రయత్నిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సీపీఎంపై దాడులు కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఉద్యమాలను ఉద్ధృతం చేస్తామని తెలిపారు. ఈడీ వంటి సంస్థలు అధికార పార్టీ చేతుల్లో పనిచేయకుండా స్వతంత్రంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, సీఐటీయూ నాయకులు భాస్కర్ రెడ్డి, రామకృష్ణ, శ్రీనివాస్, ముత్యాలు, గొట్టయ్య, నవీన్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.





# లక్ష్మాపురంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఆత్మకూరు(ఎం),మే31/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామం ఆదివారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998- 99 ఏడవ తరగతి బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాడు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులు వెంకటేశ్వర్, ఆంజనేయులులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కాటమరాజు, బత్తిని ఆంజనేయులు, ముక్కాముల స్వామి యాదవ్, బొడిగె ఆంజనేయులు, చెరుకు మురళి, జె కుమార్, వరలక్ష్మి, శోభ, లక్ష్మి, ధనమ్మ తదితరులు ఉన్నారు.

# హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ పై పోరాటానికి సిద్ధం కావాలి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్ పేట్ డివిజన్ లో బిజెపి శ్రేణులతో చాయ్ పే చర్చలో భాగంగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కో ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కోలను శంకర్ రెడ్డి. రాబోవు రోజుల్లో హిందుత్వ ఎజెండా గా ప్రజలతో మమేకం కావాలని, బిజెపి ని బూత్ స్థాయిలో బలోపేతం చేయడానికి అందరూ కలిసి కట్టుగా కృషికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అవినీతిని, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ పై పోరాటాలకు సిద్ధం కావాలని, బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రజలను మోసంలో ఒకటే అని, జెండా మారింది కానీ విధానాలు మారలేదని అన్నారు. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు సోమేశ్వర్, గంగావరం సురేష్, సత్య ప్రకాష్, దామోదర్ రెడ్డి, జైస్వాల్, మేడిశెట్టి కృష్ణ, సురేష్, జయకాంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# సృజన లక్ష్మీ నగర్ కాలనీ కమాన్ ప్రారంభించిన కాటా శ్రీనివాస్ గౌడ్

- శశిధర్ రెడ్డి సొంత నిధులతో కమాన్ నిర్మాణం
- కాలనీవాసుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: కాటా శ్రీనివాస్ గౌడ్
- అభివృద్ధి, సేవా కార్యక్రమాల్లో శశిధర్ రెడ్డి ముందంజ
- ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు: శశిధర్ రెడ్డి
- కమాన్ నిర్మాణంపై కాలనీవాసుల హర్షం



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 31:** బీరంగూడ డివిజన్ పరిధిలోని సృజన లక్ష్మీ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన కాలనీ కమాన్‌ను పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ శనివారం ప్రారంభించారు. అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి తన సొంత నిధులతో ఈ కమాన్‌ను నిర్మించారు. ఈ సందర్భంగా కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. కాలనీల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, సామాజిక సేవకులు, ప్రజలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న శశిధర్ రెడ్డి సేవలను అభినందించారు. కాలనీవాసులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల వద్ద ప్రస్తావించి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బీరంగూడ డివిజన్ పరిధిలో శశిధర్ రెడ్డి చేపడుతున్న సేవా, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజాసేవ పట్ల ఆయన చూపుతున్న అంకితభావం ప్రశంసనీయమని అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధి కోసం భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. కాలనీవాసుల సహకారంతో ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు. అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ.. కాలనీకి ప్రత్యేక గుర్తింపుగా నిలిచే విధంగా సొంత నిధులతో కమాన్ నిర్మించిన శశిధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి, బీరంగూడ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, కమిటీ డైరెక్టర్లు, కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీవీఆర్ఐటీలో ఏఐ, డిజిటల్ లెర్నింగ్ వర్క్‌షాప్ విజయవంతం




**నర్సాపూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 31:** నర్సాపూర్‌లోని బి.వి. రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో, జేఎన్‌టీయూ హైదరాబాద్ మరియు తెలంగాణ ప్రభుత్వం సహకారంతో నిర్వహించిన "ఏఐ అండ్ డిజిటల్ లెర్నింగ్ వర్క్‌షాప్" విజయవంతంగా ముగిసింది. పాఠశాల విద్యార్థులకు కృత్రిమ మేధస్సు, డిజిటల్ లెర్నింగ్ సాంకేతికతలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీవీఆర్ఐటీ డైరెక్టర్ డా. కె. లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే, హెచ్‌వోడీ డా. దశరథ రామయ్య లు మాట్లాడుతూ.. భవిష్యత్ విద్యలో కృత్రిమ మేధస్సు, డిజిటల్ లెర్నింగ్ కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని వినూత్న ఆవిష్కరణల దిశగా ముందుకు సాగాలని సూచించారు. వర్క్‌షాప్‌లో వనరుల వ్యక్తులుగా పాల్గొన్న మంగలి సాయికిరణ్, శ్రీమతి కోత చంద్రకళ కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ లెర్నింగ్ టూల్స్ మరియు వాటి వినియోగాలపై సవివరంగా వివరించారు. ప్రాక్టికల్ డెమోలు, ఇంటరాక్టివ్ సెషన్లు, ప్రత్యక్ష ఉదాహరణల ద్వారా విద్యార్థులకు ఏఐ ప్రాముఖ్యతను అర్థమయ్యేలా చేశారు. ఈ కార్యక్రమ నిర్వహణలో ల్యాబ్ అసిస్టెంట్ శిరీష అందించిన సహకారం ప్రశంసనీయమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సాంకేతిక అంశాలపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. అనంతరం నిర్వహించిన సర్టిఫికెట్ ప్రదానోత్సవంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. గ్రూప్ ఫోటోలు, సర్టిఫికెట్ పంపిణీతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# నూతనకల్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999 - 2000 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన అలనాటి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సిల్వర్ జూబ్లీ వేడుకలు మండల పరిధిలోని గుండ్ల సింగారం ఐఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు మెమొంటో లతో ఘనంగా సత్కరించారు.గత స్మృతులను జ్ఞాపకం చేసుకొని ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. డీజే పాటలకు నిత్యాలు చేస్తూ ఉత్సాహంగా గడిపారు. ఈనాటి కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ కమిషనర్ చామకూరి శ్రీధర్,కేశబోయిన మల్లయ్య.ఇమ్మరెడ్డి దయాకర్ రెడ్డి.భీమిడి సుభాష్ రెడ్డి.పొన్నం మురళి,కట్ల వీరేష్. బొడ్డుపల్లి ముత్తయ్య. మహేశ్వరం మాణిక్యం.మేడిపల్లి అశోక్. నేనయ్య. భూపాల్ రెడ్డి.రవి. పెంటయ్య.సుధాకర్. మధుసూదన్ రెడ్డి. షాహినా సుల్తానా. సంధ్య.జ్యోతి. కవిత. ఉమా.రేణుక.సమత. సృజన తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా కొత్తపేటలో శ్రీశ్రీ మైసమ్మ అమ్మవారి బోనాల ప్రథమ వార్షికోత్సవాలు

**పాల్గొన్న మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్**

**ఎల్బీనగర్ మే 31 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** కొత్తపేట డివిజన్ పరిధిలోని కమర్షియల్ టాక్స్ కాలనీ లో శ్రీ శ్రీ మైసమ్మ దేవాలయం నూతన నిర్మాణం పూర్తై రెండు నెలలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన బోనాల మహోత్సవ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అదేవిధంగా శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవ మహోత్సవ కార్యక్రమానికి కూడా హాజరైన నాయకోటి పవన్ కుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, భక్తుల సంక్షేమం మరియు సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అమ్మవారి కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.



ఈ పవిత్ర కార్యక్రమాల్లో శ్రీ శ్రీ మైసమ్మ దేవాలయ కమిటీ సభ్యులు, శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు, బిజెపి నాయకులు వగ్గుల సుందర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలి: మాద్రి పృథ్వీరాజ్

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 31:** పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సభ్యత్వ నమోదు అవగాహన కార్యక్రమం జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఘనంగా జరిగింది. పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే నియోజకవర్గ కో–ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, ఉమ్మడి సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ నాయకుడు మాద్రి పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం నుంచి నేటి వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని అన్నారు. పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో రాష్ట్రంలోనే రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు చేపట్టడమే



లక్ష్యమని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో యువతకు ప్రాధాన్యత కల్పిస్తున్నారని, యువత పెద్ద లక్ష్యాలతో ముందుకు సాగేందుకు బీఆర్ఎస్‌తో కలిసి పనిచేయాలని కోరారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని పేర్కొన్న పృథ్వీరాజ్, ప్రతి కార్యకర్త డిజిటల్ సభ్యత్వ నమోదులో భాగస్వామ్యం కావాలని సూచించారు. రాబోయే బల్దియా ఎన్నికల్లో పటాన్‌చెరు పరిధిలోని తొమ్మిది డివిజన్లలో గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దండు మల్కాపురం యువతకు బీఆర్ఎస్‌లోకి ఘన స్వాగతం

- **గిర్కటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన యువ నాయకులు**
- **బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్న ఈడుదుల విజయ్ కుమార్ యాదవ్**
- **కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**

**చౌటుప్పల్, మే31, క్రైమ్ మిర్రర్ :** మునుగోడు నియోజకవర్గంలోని దండు మల్కాపురం గ్రామానికి చెందిన పలువురు యువజన నాయకులు బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కాటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ వార్డు సభ్యులు ఈడ్గుల విజయ్ కుమార్ తోపాటు మరో 40 మంది యువకులకు పార్టీ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ... బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ అభివృద్ధి, యువత సంక్షేమం, రైతు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, తెలంగాణ ఆత్మగౌరవం, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై యువకులు బీఆర్ఎస్‌లో చేరడం సంతోషకరమని అన్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ...దండు మల్కాపురం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం అవుతోందని, యువత పెద్ద ఎత్తున పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరూ కలిసి పనిచేస్తామని అన్నారు. కొత్తగా పార్టీలో చేరిన యువ నాయకులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి



నాయకత్వంలో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న వారిలో మాజీ వార్డు మెంబర్, మండల కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఈడుదల విజయ్ కుమార్ యాదవ్, మాసిన కృష్ణయ్య, పగిళ్ల నరేష్, రాచర్ల సందీప్, మాసిన మల్లికార్జున్, గొలుసుల గిరి, మాసిన శ్రీశైలం, బసిరెడ్డి మల్లారెడ్డి, మాసిన రమేష్, చింతపట్ల రాజశేఖర్, రాసాల మహేష్, వాడపల్లి వజ్రేష్, గొలుసుల శివ, గొలుసుల శ్రీశైలం, పగిళ్ల ఉపేందర్, పి మహేందర్,డాకోజీ వంశీ, డాకోజి శశి, డాకోజి సుశాంత్, సింగనమణి బన్నీ,గోపి వంశీ,గోపి మధు,గోలి శివమణి, ఈడుదుల వంశీ,రుద్రారం శివ, చిట్టంపల్లి జగన్ మరి కొంతమంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో దండుమల్కాపురం సర్పంచ్ గిర్కాటి నిరంజన్ గౌడ్,పార్టీ కన్వీనర్ ముదిగొండ వెంకటేష్, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, ఢిల్లీ మాధవ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మల్కాజిగిరి కృష్ణ, వార్డు మెంబర్లు ఈడుదుల రాంప్రసాద్, పొట్లపల్లి శివకుమార్, కొత్త మహేష్, చిట్టంపల్లి సాయికుమార్, సంగం నరసమ్మ చంద్రయ్య, జొన్న గంటి మల్లేష్, సీనియర్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# మియాపూర్‌లో ఘనంగా నిర్వహించిన ఈ పి ఎల్ సీజన్--3 బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం ..

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్రికెట్ అకాడమీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో మియాపూర్‌లోని నీలిమా గ్రీన్స్‌లో నిర్వహించిన ఈ పి ఎల్ సీజన్--3 బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెట్టి కుసుమకుమార్ , ఏ ఐ సి సి కార్యదర్శి, కె జి ఎఫ్ వ్యవస్థాపకులు ,అధ్యక్షులు, ఒడిశా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, వి.జగదీశ్వర్ గౌడ్ శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ , టి పి సి సి ప్రధాన కార్యదర్శి, చందన్‌ఇండియన్ క్రికెట్ ప్లేయర్ హాజరై కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. టోర్నమెంట్‌లో విజేతలుగా నిలిచిన జట్లు, రన్నరప్ జట్లు మరియు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లకు ట్రోఫీలు, మెడల్స్ , ప్రశంసా పురస్కారాలను అందజేశారు. అలాగే మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, బెస్ట్ బ్యాట్స్‌మన్, బెస్ట్ బౌలర్, బెస్ట్ ఫీల్డర్, ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డులను విశేష ప్రతిభ, క్రమశిక్షణ , క్రీడాస్ఫూర్తి ప్రదర్శించిన క్రీడాకారులకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం మరియు పోటీతత్వ స్ఫూర్తిని పెంపొందించడంలో క్రీడల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. యువ క్రికెటర్లకు ఉత్తమ వేదికను కల్పిస్తూ క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్రికెట్ అకాడమీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ సేవలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో విశేష కృషి చేసిన యలమంచి ఉదయ్ కిరణ్ , యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, చైర్మన్, మనస్ ముత్తవరపు , సి వో ఈ సి క్రికెట్ అకాడమీ వ్యవస్థాపకులు, అలాగే కోచ్‌లు దివాకర్ , విష్ణు లకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అభిషేక్ గౌడ్ , కావూరి ప్రసాద్ , కట్ల శేఖర్ రెడ్డి , రవీందర్ రెడ్డి , నడిమింటి కృష్ణ , అశోక్ , శ్రీ మూర్తి , రావిపాటి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, బాబ్జీ , సత్యనారాయణ , సాంబయ్య , సాయి కృష్ణ , రవి కుమార్, బాల సరస్వతి , నర్సింలు , విజయలక్ష్మి, నరేందర్ , చంద్రమౌళి , రావిపాటి కోటేశ్వరరావు, రఘునాథ్ , గోపీనాథ్ , సుబ్బారాయుడు , రమణ , శరత్ , సంజయ్ , వినోద్ , కృష్ణ , వాసు , భార్గవ్ , ఉదయ్, తేజ, రామ్, నాని , సుబ్బారావు , రామ్మోహన్, వైభవ్, నవీన్ , నిశాంత్, దివాకర్ , గిరి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అలాగే పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు, తల్లిదండ్రులు, క్రీడాకారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, క్రీడాభిమానులు, శ్రేయోభిలాషులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అందరి సహకారం, భాగస్వామ్యం ఈ కార్యక్రమానికి మరింత ప్రత్యేకతను తీసుకువచ్చింది. చివరగా విజేతలకు ట్రోఫీలు, బహుమతులు అందజేయడంతో పాటు ఘనమైన సంబరాల మధ్య కార్యక్రమం ముగిసింది.

# మెడికల్ డివైస్ పార్క్ క్వారీలో విషాదం ఈతకు వెళ్లిన విద్యార్థి మృతి

- క్వారీలో ఈతకు వెళ్లి విద్యార్థి మృతి
- మెడికల్ డివైస్ పార్క్ క్వారీలో విషాదం
- థర్మకోల్ ఊడిపోవడంతో నీటిలో మునిగిన బాలుడు
- ఈత సరదా విషాదంగా మారింది



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 31:** మెడికల్ డివైస్ పార్క్ పరిధిలోని క్వారీలో ఈతకు వెళ్లిన ఓ విద్యార్థి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందిన ఘటన అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బొల్లారం ఐడీఏ కాలనీకి చెందిన బేతాలు ప్రదీప్ (16) శుక్రవారం తన అన్న బేతాలు జగన్, తమ్ముడు మరియు స్నేహితులు కృష్ణా తాప, మధు, చైతన్య, భార్గవ్, పియూష్ లతో కలిసి మెడికల్ డివైస్ పార్క్‌లోని క్వారీ గుంత వద్దకు ఈత కొట్టేందుకు వెళ్లాడు. ప్రదీప్‌కు ఈత రాకపోవడంతో అతని స్నేహితుడు మధు తనకు, ప్రదీప్‌కు థర్మకోల్ కట్టి నీటిలోకి తీసుకెళ్లాడు. అయితే ఈత కొడుతున్న సమయంలో ప్రదీప్ నడుముకు కట్టిన థర్మకోల్ ఆకస్మికంగా ఊడిపోవడంతో అతడు నీటిలో మునిగిపోయాడు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, స్థానికులు ప్రదీప్ కోసం గాలించినప్పటికీ ఆచూకీ లభించలేదు. అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. సాయంత్రం సుమారు 6.30 గంటలకు ప్రదీప్ మృతదేహాన్ని వెలికితీశారు. మృతుడి అన్న బేతాలు జగన్ ఫిర్యాదు మేరకు అమీన్పూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని పటాన్‌చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శనివారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో బొల్లారం ఐడీఏ కాలనీలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# అలరించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు.

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం బెంగళూరు నుండి విచ్చేసిన కూచిపూడి నాట్యకళాకారిణి కుమారి అనఘా ప్రకాష్ శిష్య బృందం చే పూర్వరంగం, భో శంభో, తరంగం అంశాలను కళాకారులూ శాలివి, గంగిశెట్టి, ఆరిన, హాసిని, అవ్యక్త, సౌమ్య లు ప్రదర్శించి మెప్పించారు. హిందూపురం నుండి విచ్చేసిన కూచిపూడి నాట్య గురువులు శ్రీమతి విద్యాధరి వారి బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గణపతి తాళం, జాతి స్వరం, జనుత శబ్దం, అష్టపది, ప్రహ్లాద పట్టాభిషేకం, కృష్ణం కలయ సఖి, దశావతర శబ్దం, మండూక శబ్దం మొదలైన అంశాలను కళాకారులు ప్రదర్శించి మెప్పించారు.



# భగవద్గీత, హనుమాన్ చాలీసా, భాగవతం వంటి గ్రంథాలను ఆదర్శంగా తీసుకుంటే జీవితంలో జయమే.

- పంచాంగ కర్త డాక్టర్ ఏ.ప్రసాదశర్మ సిద్ధాంతి, రాకమచర్ల పీఠం కు చెందిన సర్వోత్తమ శర్మలు



**గుబ్బడి పత్తెపురం, నవాబ్ పేట్, 31-మే :** సనాతన ధర్మంలోని భగవద్గీత, హనుమాన్ చాలీసా, భాగవతం వంటి గ్రంథాలను ఎవరైతే ఆదర్శంగా తీసుకుంటారో వారి జీవితంలో ఓటమి రాదని, వచ్చినా విజయం సాధిస్తారని శ్రీ చండీ పరమేశ్వరి పీఠం పంచాంగ కర్త డాక్టర్ ఏ.ప్రసాదశర్మ సిద్ధాంతి, పరిగి రాకమచర్ల పీఠం కు చెందిన సర్వోత్తమ శర్మలు పేర్కొన్నారు. అధిక మాసం పౌర్ణమి సందర్భంగా ఆదివారం నాడు నవాబ్ పేట్ మండలం, గుబ్బండి పత్తెపురం లోని శ్రీ రాధాక్రిష్ణ ఆలయ క్షేత్రం -- క్రిష్ణగిరి పాదాల గుట్టపై సప్త వృక్షాల స్థాపణ, పంచామృత అభిషేకం, ఓం జెండా ఆవిశ్కరణ, గిరి ప్రదక్షణ, భజన కార్యక్రమాలకు వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ హైందవ ధర్మం ఎంతో గొప్పదని ప్రతీ ఒక్కరు మన సంప్రదాయాలను పాటించాలన్నారు. చదువుకుంటున్న యువతీ యువకులందరూ ఆద్యాత్మిక ధార్మిక మార్గంలో పయనిస్తే జీవితంలో గొప్ప పదవులను పొందుతారని తెలిపారు. మరకత శివలింగ నామకరణ భక్తుడు, శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్ ఈ ఆలయానికి కర్త కర్మ క్రియ కావడం అభినందనీయమన్నారు. జీఎంకె ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మణికంఠ మాట్లాడుతూ ఇలాంటి చిన్న గ్రామంలో ఇలాంటి కార్యక్రమాలు జరగడం ఎంతో ఆనందమని గ్రామస్తులు ఎంతగా ప్రోత్సహిస్తే అంతగా నరేష్ కుమార్ కు మేము కూడా అండగా ఉంటామన్నారు. సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్ మాట్లాడుతూ నేటి విద్యార్థులందరు ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని కాశాయ జెండా ప్రతిష్ఠతకు ప్రతీ రోజు శ్రమించాలని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ వారు వచ్చిన అతిథులకు ప్రసాద శర్మ, సర్వోత్తమ శర్మ, నరేష్ కుమార్, మణికంఠలను ఆలయ కమిటి వారు సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంలక్ష్మయ్య, ముదిరాజ్ జంగయ్య, భూపతిరెడ్డి, మాజీ సర్పంచ్ రాంచందర్, నీల జంగయ్య, అంతగోని నర్సింహాగౌడ్, రావులపల్లి రాజు, శ్రీశైలంగౌడ్, మరాటి వెంకటేశ్, రావులపల్లి సుధాకర్, వెంకటేశ్ గౌడ్, మరాటి శ్రీను, రమేష్, శేఖర్, మంగళి మహి, పూజారి నాని పంతులు, వికారాబాద్ భజన మండలి బృందం జంగయ్య, అనంతయ్య, నర్సింహారెడ్డి, స్వామి, నోముల వెంకటేశ్, వైభవ్, నర్సింహారెడ్డి, మహిళలు, గ్రామస్తులు, యువతీయువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈసెట్‌లో ప్రభుత్వ పాలిటెక్నిక్ సంగారెడ్డి విద్యార్థుల సత్తా

- రాష్ట్ర స్థాయిలో విశిష్ట ర్యాంకులు సాధించిన ఈసీఈ విద్యార్థులు







**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 31:** ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, సంగారెడ్డి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం విద్యార్థులు టీజీ ఈసెట్--2026 పరీక్షలో రాష్ట్ర స్థాయిలో విశిష్ట ర్యాంకులు సాధించి కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచారు. ఉన్నత విద్యా ప్రవేశాల కోసం నిర్వహించే ఈసెట్ పరీక్షలో ఈసీఈ విభాగానికి చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. పుట్టి విష్ణు వర్ధన్ ఈసీఈ బ్రాంచ్‌లో రాష్ట్ర స్థాయి 16వ ర్యాంక్, ఇంటిగ్రేటెడ్ ర్యాంక్ 34 సాధించగా, నక్కా సుశ్విత్ ఈసీఈ బ్రాంచ్‌లో 130వ ర్యాంక్, ఇంటిగ్రేటెడ్ ర్యాంక్ 315, దోసవారి రోహిత్ ఈసీఈ బ్రాంచ్‌లో 189వ ర్యాంక్, ఇంటిగ్రేటెడ్ ర్యాంక్ 519 సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి జానకి దేవి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలు, తెలుగు మాధ్యమం నుంచి వచ్చిన విద్యార్థులకు ఇంగ్లీష్ మాధ్యమ పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యేలా బోధించడం, వారి భవిష్యత్తుపై ప్రత్యేక శ్రద్ధ చూపడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. విద్యార్థుల సామర్థ్యాలను వెలికితీసేందుకు అధ్యాపకులు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ సి.హెచ్. విద్యాసాగర్ నాయకత్వంలో అధ్యాపక బృందం ప్రత్యేక కోచింగ్, అదనపు తరగతులు, సందేహ నివృత్తి కార్యక్రమాలు, మాక్ టెస్టులు నిర్వహిస్తూ విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తోందని ఆమె తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందంలో డాక్టర్ సి.హెచ్. విద్యాసాగర్, ఆర్.కె. విద్యాసాగర్, టి. మంజుల, బి. గోపాల్ రావు, జి. సదానందం, ఉమాశంకర్ ఉన్నారు. వారి అంకితభావం, క్రమశిక్షణ, విద్యార్థులపై చూపుతున్న శ్రద్ధే ఈ ఫలితాలకు కారణమని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులు తమ విజయానికి ప్రిన్సిపాల్ జానకి దేవి ప్రోత్సాహం, విభాగాధిపతి మార్గదర్శకత్వం, అధ్యాపకుల ప్రత్యేక శిక్షణ, నిరంతర సహకారమే కారణమని తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం ఈసీఈ అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు విజేతలను అభినందిస్తూ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సంగారెడ్డి భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# కాంగ్రెస్ ముదిరాజులకు ఇచ్చిన హామీని నిలబెడుతుంది

- ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర జ్ఞానేశ్వర్ ..




**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులకు ఇచ్చిన హామీని నిలబెడుతుందని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బోర జ్ఞానేశ్వర్ అన్నారు. తెలంగాణ ఐక్య ముదిరాజ్ శేర్లింగంపల్లి నియోజకవర్గం ఖానా మెట్ శాఖ పదవి వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో ముదిరాజులకు బిసి - డి నుండి బిసి ఏలో చేర్చే ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసిందని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ బిసి సమాజంలో మొదటి వరుసలో ఉన్న ముదిరాజులు రాజకీయంగా ఇంకా వెనుకబడి ఉన్నారని ముదిరాజులకు మంచి అవకాశం కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలిపారు.ఆ నివేదిక ప్రకారం సామాజిక వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ముదిరాజు లెక్కన చూపించడం చాలా సంతోషకరమైన విషయమని అదే విధంగా ముదిరాజ్ వెనుకబడిన వర్గానికి చెందిన వ్యక్తులకు ప్రభుత్వం వెనువెంటనే పథకాలను ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ రఘునాథ్ యాదవ్, శేర్లింగంపల్లి కాంగ్రెస్ ఇన్చార్జి జగదీష్ గౌడ్,ఖానా మెట్ శాఖ అధ్యక్షులు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఆలయ కమిటీ అధ్యక్షులు సతీష్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు వివిధ ముదిరాజ్ ప్రతినిధులు పాల్గొన్నారు.